# ...జ్ఞ లేక శపథము”

శ్రీ కె. జి. కృష్ణారావు

సూర్యోదయము. షుమారు 7 గంటలగుచుండెను. కొందరు తమ నిత్య కాలకృత్యములను నెరవేర్చుకొనిరి. కొందరు యింకను నిదుర మంచమునుండి లేవలేదు. బజారులు జనసాంద్రతమై యొప్పారుచుండెను. కాఫీహోటళ్లు జనసాంద్రతమై, అరవులతో నిండియుండెను. ఇక కిళ్లీకొట్లు, సిగరెట్లషాపులవారిసంగతి చెప్పనక్కరలేదు. కొందరు బిచ్చగాండ్రు అప్పుడే యాచనకి బయలుదేరుచుండిరి. మరియు ఆరోజు సోమవారము. వీధులబడులకు పోవుటకు కొందరు చిన్న చిన్న పిల్లలు గోలచేయుచుండిరి. కొందరు సక్రమముగా వెళ్లుచుండిరి. ఇట్లు గోలచే చెవులు తూట్లు పడుచుండెను. అందు ముఖ్యముగా బజారు చివరకుపోయి తూర్పుదెస తిరిగినచో అచట ఒక పెద్ద పసుపుపచ్చ మేడగలదు. ఆ భవనమంతయు ఉద్యానవనములు, విద్యుద్దీపములు, రేడియోలచే నవీన నాగరికతలతో నొప్పారుచుండెను. అది జమీందారు గృహము. అతని పేరు కేశవరావు పట్నాయక్. ఇతనికి ధనాశ. ఇతరుల సిరినిచూచి ఓర్వలేడు. జూదరి, త్రాగుబోతు. మఱియు గర్వము జాస్తి. అహంకారము, స్వార్థము మెండు. ఇక ఇతని భార్య రమాదేవి సద్గుణసంపన్నురాలు. అతనిని చీవాట్లు పెట్టుచుండెను.

ఆరోజు జమీందారు కేశవరావు కాఫీ హోటలునుంచి బయటకువచ్చెను. సిగరెట్టునకై బయటవెడలి దుకాణమును సమీపించెను. ఒకప్యాకెటు సిగరెట్టును, కిళ్లీని తీసుకొని చిల్లర లేకపోవుటచే 10 రూపాయల కాగితమును తీసి యిచ్చెను. 5 రూపాయలుమాత్రమిచ్చి మిగిలినది రేపు యిచ్చెదననెను. కాని జమీందారు వినక వానితో పోట్లాట మొదలుపెట్టెను. యిరువురు చేతులవరకు వచ్చిరి. కాని మధ్యవారు విడదీసిరి. అప్పుడు కేశవరావు యిచ్చెను. “అరే లుచ్ఛా! యీవాళ నీరోజు బాగుండినది. వీరు వచ్చి నిన్ను విడిపించిరి. లేకున్న నిన్ను ప్రాణములతో విడుతునటరా!” పిదప దుకాణదారు డిట్లనెను. “మాటలు జాగ్రత్తగా రానీయి. నీ సంగతి ఎవరికి తెలియదోయి. నీమాట నీకే అప్పచెప్పెదను. నాపేరు వెంకన్న అనిమాత్రము జ్ఞాపకముంచుకో” డబ్బిచ్చి నిష్క్రమించెను.

ఇట్లు కొన్నాళ్లు వెంకయ్య వ్యాపారముచేసి ధనమును బాగుగా గడించెను. పిమ్మట అతడు రుక్మిణి అను కాలేజిగరల్‌ను వివాహముచేసుకొని మద్రాసులో నగలవర్తకము చేయుచుండెను. ఇపుడతనిపేరు వెంకటేశ్వరరావు. అతనిక్రింద నల్గురు గుమాస్తాలు, జవానులు మున్నగు వారితో నిండియుండెను. అంతేగాక మంచివాడని, మర్యాదస్థుడని పేరుగాంచెను.

జమీందారు కుమారుడు సాంబశివరావు

బి. ఎ. ప్యాసయి తండ్రి నడవడి నచ్చక తండ్రితో పోట్లాడి లేచిపోయెను. కాని తన భాగమును రాబట్టుకొనుటకై తన తండ్రిపై దావా తెచ్చుటకు సంసిద్ధుడాయెను. అందులకై అతడు ఆలోచనా నిమగ్నుడాయెను. వెంకటేశ్వరరావు ఇతనికి ఆప్తమిత్రుడు. అతని సలహాకై బయలుదేరి పోయెను. ఇరువురు ఇట్లు ఒడంబడిక చేసుకొనుచుండిరి. "ఎవరు గనక మధ్యలో విడిపోయిన వారు రెండవవారికి దానికి 2 రెట్లు ధనమీయవలయు"నని ఇరువురు సంతకములుపెట్టి రిజిష్టరు చే ఇట్లు కుమారుడు సాంబశివరావు తండ్రిపై కేసు తలపెట్టదలచెను.

కాని ఈ యుదంత మెట్లో జమీందారు గ్రహించి కొడుకును మందలించి అతని భాగమును అతనికి పంచియిచ్చెను. ఇట్లు సాంబశివరావు విడిపోవుటచే మిత్రుడగు వెంకటేశ్వరరావు కేసుపెట్టెను. న్యాయమూర్తులు తీర్పుచెప్పుటకు మొదలిడిరి. "అనుకున్న ప్రకారము 2 రెట్లు అదనముగా 3 వేల రూప్యములు ఈరోజుగాక అనగా రెండురోజులలోపల యిచ్చివేయ వ ల యు ను. లేకున్న యిల్లు ఈయవలెను." చేయునది లేక జమీందారు డబ్బుకై ప్రయత్నము చేయసాగెను. ఒకరోజు, 2 వ రోజు గడచిపోయెను. ఎట్టులో 2 రెట్లు, మరియు 3 వేలకు చెక్కువ్రాసి వెంకటేశ్వరరావు యింటికి బయలుదేరిపోయెను.

వెంకటేశ్వరరావు పనిచేసుకొనుచు అరగంట వరకు రా వీలు లేదనెను. కూర్చుండుటకు కుర్చీయైనాలేదు. ఎట్టులో అరగంట గడపెను. గంట కూడా గడపెను. పిమ్మట సాయంత్రము 5 గంటలకు వెంకటేశ్వరరావు దిగివచ్చెను. జమీ నమస్కరించి చెక్కునిచ్చెను. రోషారుణ నుండై వెంకటేశ్వరరావు యిట్లనెను. 'లుచ్చా! నీవు 4 సంవత్సరములక్రితము ఎవ తిట్టితివో అతడే యితడు! నాప్రతిజ్ఞ తీరిన పోరాపో లుచ్చా!" చెక్కునుచించి "తీసుకొమ్ము నీడబ్బు నాకక్కరలేదని మొత్తమునకు చెక్కు తీసికొమ్ము" అని చెక్కునిచ్చెను.

జమీందారు ఆశ్చర్యపడి "ఆవెంకయ్యేనా ఈవెంకటేశ్వరరావు నాకు బుద్ధివచ్చినది. ఎవరిని గాని తొందరపడి మాట అనరాదు. కాలుజారితే తీసికోగలముగాని నోరు జారితే తీసికోలేము అన్న సామెత రిత్తపోవునా " అని తనలో తా ననుకొని ప్రాంగణముదాటి అడుగులలో అడుగులు లెక్కించుకొనుచు యింటికిచేరి ఆనాటినుండి తన దుర్వ్యసనములను విడనాడి, సద్గుణుడై యొప్పారు చుండెను. కావున తొందరపడి ఎవరిని మాట అనకూడదు.


## ఇంద్రజాల మహేంద్రజాలం

ఈ గ్రంథంలో యోగదృష్టి, యంత్రములు, గారడి, హస్తలాఘవం, పేకతమాషాలు, మనుష్యుని మాయంచేయుట, మామిడిచెట్టు పుట్టించుట, జీవసమాధి, శరీరంలేని తల మాట్లాడుట, గాలిలో మనుష్యుని నిల్పుట మొదలగు వినోద విద్యలున్నవి. దీనిచే మేజిక్ చేయగలరు. వెల రూ. 4. వి. పి. పద్ధతిలేదు. డబ్బు ముందు పంపండి.

పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు.